



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 19 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం-15 -03-2025 పేజీలు : 8 వెల : 4-00




### నోరు అదుపులో పెట్టుకోకుంటే
## జగన్‌కు పట్టిన గతే

- కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కలేదు
- ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం
- రాబోయే 20 ఏళ్లలో ఏపి స్వర్ణయుగం సాధిస్తుంది
- పిఠాపురం జనసేన జయకేతన సభలో నాగబాబు

2లో

## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

- సిఫారసు లేఖలను
- అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక



### రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులపై
## వాడివేడి చర్చ

- తొలి ఏడాది పాలనలో తీసుకున్నది లక్షా 24 వేల కోట్లు
- స్వయంగా శాసనమండలికి వెల్లడించిన ప్రభుత్వం
- గత డిసెంబరులో తీసుకున్నది రూ.13,909 కోట్లు
- ఈ ఏడాది 70 రోజుల్లో 14,800 కోట్ల రుణాలు
- ఇవన్నీ కలిపితే లక్షన్నర కోట్లు దాటే అవకాశం
- బీఆర్ఎస్ హయాంలో అప్పు రూ.6,71,757 కోట్లు
- రెండూ కలిస్తే రుణభారం రూ.8.24 లక్షల కోట్లు



హైదరాబాద్, సాయి సూర్య

ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. గత సమావేశాల్లో ఇదే అంశంపై ప్రభుత్వం మీద బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విరుచుకుపడగా,

మిగతా 2లో

### ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా
# రూపాయి తేలేదు

- త్వరలో ఊడిపోయే సీఎం పదవిని కాపాడుకోవడానికి బీజేపీ నేతలతో రహస్య భేటీ
- పదవుల కోసం ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే నీచ చరిత్ర కాంగ్రెస్ నాయకులది
- సీఎంపై చర్య తీసుకునే దమ్ము రాహుల్‌కు ఉన్నదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు





హైదరాబాద్,సాయి సూర్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు.

రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహి చకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు.

## దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

- జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



## గ్రూప్-3 ఫలితాల విడుదల



2లో

- జీఆర్ఎల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ
- టాప్-10లో 9 మంది పురుషులే



ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ విడుదల

- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారుబయటకుపోతే తప్పితే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ

వివరాలు 2లో

### ప్రాజెక్ట్ పనుల పురోగతిపై
## మంత్రి ఉత్తమ్ చర్చలు

-సీతారామ భూసేకరణ'ను పూర్తిచేయాలి
- ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి
-అధికారులకు నీటి పారుదల మంత్రి ఉత్తమ్ ఆదేశాలు




హైదరాబాద్, సాయి సూర్య

సీతారామ ప్రాజెక్టుకు భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి మంత్రి ఉత్తమ్ చర్చించారు. సత్తుపల్లి ట్రంక్, సీతారామ ప్రాజెక్ట్ పురోగతి, భూసేకరణ, ఖర్చు, నాణ్యత, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, పంప్‌హౌస్-4 నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల్లో సమస్యలు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని, సీతమ్మసాగర్ బరాజ్ నిర్మాణాన్ని రాబోయే మూడేళ్లలో పూర్తిచేయాలని సూచించారు.


మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా
Social Media లో గడుపుతూ ఉంటారా ...?
మీకు తెలుసా ...?
మీ వయసు 18 సంవత్సరాలు నిండినట్లయితే ...
ఇప్పుడు మీరు ఆన్లైన్ లో వర్క్ చేస్తూ నెల నెలా ...
15,000 నుంచి 20,000
సంపాదించే అవకాశం ఉంది. కంపెనీ వివరాలు, వర్క్ వివరాల కోసం వెంటనే
6305474556 నెంబర్‌కు హాయ్ అని వాట్సాఫ్ చేయండి.
STUDENTS, EMPLOYEES, HOUSE WIFE`S
కూడ చేయవచ్చు.

# నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే

పిఠాపురం,మార్చి14 పిఠాపురం ప్రజలు, జన సైనికులకు రుణపడి ఉన్నామని జనసేన ముఖ్యనేత, ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన 'జయ కేతనం' సభలోనాగబాబు మాట్లాడుతూ.... 'నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశాం. నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ చెప్పారు. జగన్ లాంటి హాస్యనటులు ఎన్నో కలలు కన్నారు. మరో 20 ఏళ్ల వరకు జగన్ కలలు కంటూనే ఉండాలని నా సలహా అంటూ చలోక్తులు విసిరారు. జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలకు జనసేన 12వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.అధికారం వచ్చింది కదా అని నేతలెవరూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని సలహా ఇచ్చారు. పవన్ కల్యాణ్ క్రమశిక్షణ కలిగిన నేత. 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఆయన ఎదుర్కొన్నారు. పిఠాపురంలో ఘన విజయం సాధిస్తామని పవన్‌కు ముందే తెలుసు. రాబోయే 20 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం చూడబోతోంది. పదవులు వచ్చినా, రాకపోయినా ఆయనకు సేవలు చేస్తాం. ప్రజలు బాగోగులు చూసే వ్యక్తి పవన్. అడగకుండానే వరాలు ఇచ్చేది వ్యక్తి పవన్. జనసేనకు ప్రాణవాయువు కార్యకర్తలు, వీర మహిళలు. పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని' చెప్పారు.

## దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

కామారెడ్డి,మార్చి14 బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

తిరుమల,మార్చి14 తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రూప్-3 ఫలితాల విడుదల




హైదరాబాద్, మార్చి 14: గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ లిస్టును(జీఆర్ఎల్) టీజీపీఎస్సీ శుక్రవారం విడుదల చేసింది. 2.5లక్షలకు పైగా అభ్యర్థుల ర్యాంకులను ప్రకటించింది. జీఆర్ఎల్‌తోపాటు గ్రూప్-3 ఫైనల్ కీ, మాస్టర్ ప్రశ్నపత్రాన్ని సైతం కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 1,388 పోస్టుల భర్తీకి నవంబర్ 17, 18న టీజీపీఎస్సీ రాత పరీక్ష నిర్వహించింది. 5,36,400 మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించగా,

2,67,921 మంది పరీక్షకు హాజరయ్యారు. టాప్-10 ర్యాంకుల్లో 9 ర్యాంకులు పురుషులే సొంతం చేసుకున్నారు. కేవలం 8వ ర్యాంకు మాత్రమే మహిళా అభ్యర్థి కైవసం చేసుకోవడం గమనార్హం. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, వ్యక్తిగతంగా సమాచారమిస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. సాంకేతిక సమస్యలుంటే 040-23542185, 23542187 నంబర్లు, helpdesk@tspsc.gov.in. ఈ-మెయిల్‌ను సంప్రదించాలని సూచించింది.

# పిఠాపురంలో ఘనంగా నిర్వహించిన జనసేన 12వ ఆవిర్భావన దినోత్సవ వేడుకలు...

(మొదటి పేజి (తరువాయి)

పాల్గొన్న జన సైనికులు వీర మహిళలు.
దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి త్రాగునీరు పుచ్చకాయలు ఫ్రూట్స్ ఇవ్వటం జరుగుతుంది. అశేష జనం మహిళలు యువకులు అనేకమంది కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు. అధికంగా పాసులు ఇవ్వడం వల్ల అత్యధిక జనాభా రావడం వల్ల వీఐపీ పాసులు పనిచేయకుండా పోయాయి అనేకమంది రోడ్లమీద కూర్చుని ఎల్ఈడి స్క్రీన్లను చూస్తూ తృప్తి పొందుతున్నారు. చాలామంది పవన్ కళ్యాణ్ పై ఉన్న ప్రేమతో వచ్చామని అనేకమంది యువకులు చెప్పటం జరిగింది. 11 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉంటూ పార్టీ ఆవిర్భావన దినోత్సవం చేసిన జనసేన పార్టీ నేడు అధికారపక్షంలోని ఉంటూ జనసేన పార్టీ ఆవిర్భావన జరుపుకుంటున్న మనీ నాయకులు సంభోదించారు. మెగా బ్రదర్స్ నాగబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చాలా కష్టపడ్డారని చాలా ఎన్నో ఒడిదుడుకులు నుండి



పార్టీని ముందుకు నడిపించారని పిఠాపురం లో పవన్ కళ్యాణ్ గెలవడానికి పవన్ కళ్యాణ్ ముఖ్య కారణమైతే జనసైనికులు మరియు పిఠాపురం ప్రజలు అంతే తప్ప మిగతా ఎవరు కాదు అలా అనుకుంటే వారి కర్మ అంతకంటే ఏమీ లేదని పేర్కొన్నారు. సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 2019లో ఓడిపోయినప్పుడు వైసిపి వాళ్ళు తొడలు కొట్టారు, ఆడపిల్లలను అవమానం చేశారు వాళ్ళు చేయని అవమానం లేనేలేదు వారికి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. 11వ సంవత్సరానికి వైఎస్ఆర్ పార్టీ వాళ్లు 11 కి చేసామని పేర్కొంటూ 100% స్ట్రైక్ రేటుతో ముందుకు సాగుతున్న పార్టీ జనసేన పార్టీ అని ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించుకునే శక్తి నాకు ఇచ్చిన జన సైనికులకు, వీర మహిళలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కోటమి ప్రభుత్వానికి సంబంధించి చంద్రబాబునాయుడుకు లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కొన్ని ఇంగ్లీష్ పత్రికలు పవన్ కళ్యాణ్ అన్న వాడు తన అవసరాల కోసం ఎటు కావాలంటే అటు మారుతూ ఉంటాడని రాయడం జరిగింది. అలా మార్చేవాడు 11 సంవత్సరాలు పార్టీని నడిపించగలరా అని 7 సినిమాలతో సూపర్ స్టార్ డం వస్తుందా అని ప్రశ్నించారు. త్వరలోనే నన్ను వ్యక్తిగతంగా విమర్శించే వారందరికీ సరైన గుణపాఠంతో పాటు ఆ విమర్శలు తప్పు అని చేసిన వారే అనుకునేలా చేస్తాను అని తెలియజేశారు. ఆఖరిగా తన వెన్నంటే ఉన్న చిన్న శ్రేణులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు చిన్న సైనికులకు వీర మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

## బిసి నేతలల్లో ఒకరిని ఎంపి క చేసేందుకు కసరత్తు

## జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు

న్యూఢిల్లీ,మార్చి14 తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి



ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు
ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.


# రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులపై వాడివేడి చర్చ

(మొదటి పేజి (తరువాయి)

సీఎం భట్టి అంతే ధాటిగా
ఎదురుదాడి చేసి, ప్రభుత్వ వాదన వినిపించారు. ఈసారి కూడా అప్పులపైనే విపక్షాలు ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే గత బుధవారం సీఎస్పీ సమావేశంలో కూడా అప్పులపై శ్వేతపత్రం ఇద్దామా? అని అధికార పార్టీ నేతలు చర్చించారు. ఇలాంటి తరుణంలో తమ ఏడాది పాలనలో ఏకంగా లక్షా 24 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు శాసనమండలిలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. 1.24 లక్షల కోట్లు 2024 నవంబరు 30 వరకు చేసిన అప్పు. ఆ తర్వాత డిసెంబరులో 13,909 కోట్లు, 2025 సంవత్సరంలో జనవరి 1 నుంచి మార్చి 11 వరకు చేసిన మరో 14,800 కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నట్లు రిజర్వు బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. అంటే, రాష్ట్ర ప్రభుత్వ మార్చి వరకు గత 15 నెలల్లో తీసుకున్న అప్పు లక్షా 52 వేల కోట్లు దాటినట్లే భావించాల్సి వస్తోంది.



# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల



హైదరాబాద్,మార్చి13 పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు.
కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
శనివారం 15
మార్చి 2025

## ఆరుట్ల గ్రామంలో హెూలీ సంబరాలు



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 14 మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో హెూలీ సంబురాలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కామ దహన కేలి అనంతరం గ్రామ పెద్దలు యువకులు, చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంబరాల్లో గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు సాతిరి ఏల్లేష్, పిఏసీఎస్ మంచాల డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు లాలగారి శ్రీకాంత్, వివిద పార్టీల నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, దాసరామోని రమేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గ రాములు, నూకం రాజు, నూతనగంటి శేఖర్, ఎన్నిధుల సురేష్, పంబల శివ కుమార్, మార లక్ష్మన్, తలారి కృష్ణ, కావలి దర్శన్, బోయపల్లి అంజయ్య, వెదిరె సికిందర్ రెడ్డి, పున్నం రాము, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో హెూలీ వేడుకలు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 14:
ఇబ్రహీంపట్నం మండ లం ఎలిమినేడు గ్రామ ంలో శుక్రవారం కాము ని దహనం అనం తరం గ్రామంలోని పలు వీధులలో చిన్న, పెద్ద, పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నూతనోత్సాహంతో జరుపుకున్నారు. ఈ వేడుకలలో యువతి యువకులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం



ఇబ్రహీంపట్నం,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 14 ప్రభుత్వ అసమర్థతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు శివసాయి అన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని, ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్, కరుణాకర్ , కొత్త గణేష్ , మనీష్ రెడ్డి , సురేష్ , జలేందర్ , కిరణ్ , అఖిలేష్ గౌడ్ , బన్నీ , సాయి, జైపాల్ , ఉదయ్ , వినోద్ , యుగేందర్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పడుగు శుభాకాంక్షలు



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 14 మార్చ్ దేవరకొండ నియోజకవర్గం నా కుటుబ సభ్యుల అంద రికీ హెూలీ శుభాకాం క్షలు సునాక్ సుఖ సంతోషాలతో హెూలీ జరుపుకోవాలని కోరుకుంటున్నాను యం. ఏ. సిరాజ్ ఖాన్ టీపీసీసీ పార్లమెంట్ కోఆర్డినేటర్ దేవరకొం డ నియోజకవర్గం

## ఘనంగా హెూలీ సంబరాలు

### గుడిపల్లి మండలం లో హెూలీ వేడుకలో పలుగొన్న కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ డేరెక్టర్ యెర్ర యాదగిరి ఆధ్వర్యంలో



గుడిపల్లి సాయి సూర్య న్యూస్14 మార్చ్ గుడిపల్లి మండలం లో కేంద్రంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ డేరెక్టర్ యెర్ర యాదగిరి తెలంగాణ వ్యాప్తంగా చాలా అహ్లాద కరంగా యొక్క హెూలీ పండుగ సంబరాలను జరుపుకుంటారు. గుడిపల్లి చుట్టుపక్క ప్రాంత ప్రజలు కూడా యొక్క హెూలీ సంబరాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ ప్రశాంత వాతావరణంలో తమ తమ కుటుంబాలతో సంతోషంగా హెూలీ సంబరాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వాళ్లు అన్నారు. అదేవిధంగా మద్యం సేవించి బైక్ డ్రైవింగ్లు చేయవద్దని ఏలాంటి అనుకోని సంఘటనలు జరుగుతే తమ కుటుంబం శోకసముద్రంలో మునుగుతారని వాళ్ళు సూచించారు. యువకులందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ యొక్క హెూలీ సంబరాలు జరుపుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ మండల నాయకులు గ్రామ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తీదేడు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 14
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో గుట్ట పైన కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా శుక్రవారం స్వామివారి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం గ్రామ ప్రజలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అంగరంగ వైభవంగా చేశారు. గుట్టమీద ప్రతి రోజు తీర్థ ప్రసాదాలు, నిత్యాన్నదాన వితరణ నడుస్తున్నది. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు కాయితి జితేందర్ రెడ్డి,ధరణిపతి రమణా రావు,కొరివి యాదగిరి,దాసరి శ్రీనివాస్ యాదవ్,దాత:దరూరి ఆచార్య ఆత్రేయ, ఐతమోని మల్లయ్య,సోనగంటి కృష్ణామా చారి,కొరివి రాధాకృష్ణ,మద్రు మీనా రావు,ఐతమోని సాయి,ముద్దం వెంకటయ్య,బెక్కం శ్రీను,మెండే యాదయ్య,బెక్కం సాయి,బొడ్డు గణేష్,గ్రామ ప్రజలు,దాతలు,పెద్దలు,భక్తులు,గ్రామ పురోహితులు సురభి కృష్ణమూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ లో ఘనంగా హెూలీ సంబరాలు



చండూరు మార్చి 14 (సూర్య టుడే): గట్టుప్పల మండల కేంద్రంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించిన 2012 13 టెన్త్ బ్యాచ్ ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్బాస్ గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెదగాని నరేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల శంకర్ ఓట్టికోటి మహేష్ చిలువేరు ప్రశాంత్ కురుమతి సాగర్ ఈ సెలబ్రేషన్ లో తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు డా:దూదిపాల వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 14 మార్చ్ హెూలీ పండుగ సందర్భంగా మిత్రులందరికీ దేవరకొండ నియోజకవర్గ సోదర సోదరిమనులకు హెూలీ శుభాకాంక్షలు అందరు సుఖ సంతోషాలతో హెూలీ జరుపుకోవాలని కోరుకుంటున్నాను అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్న డా.దూదిపాల వేణుధార్ రెడ్డి డా.విజయ్ కుమార్ ,డా.మోతిలాల్ గారు, దువ్వ వెంకటేష్, నక్క వెంకటేష్, సయ్యద్ మొయిన్ పాషా హెూలీ శుభాకాంక్షలు తెలిపారు

## ఘనంగా హెూలీ సంబరాలు

### మాజీ జెడ్పీటిసి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్14 మార్చ్ కొండమల్లెపల్లి మండల కేంద్రంలో జడ్పిటిసి పసునూరి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈయొక్క సంబరాలలో కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ఐ ముత్యాల రామూర్తి జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ వ్యాప్తంగా చాలా అహ్లాద కరంగా యొక్క హెూలీ పండుగ సంబరాలను జరుపుకుంటారు. కొండమల్లేపల్లి చుట్టుపక్క ప్రాంత ప్రజలు కూడా యొక్క హెూలీ సంబరాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ ప్రశాంత వాతావరణంలో తమ తమ కుటుంబాలతో సంతోషంగా హెూలీ సంబరాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వాళ్లు అన్నారు. అదేవిధంగా మద్యం సేవించి బైక్ డ్రైవింగ్లు చేయవద్దని ఏలాంటి అనుకోని సంఘటనలు జరుగుతే తమ కుటుంబం శోకసముద్రంలో మునుగుతారని వాళ్ళు సూచించారు. యువకులందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ యొక్క హెూలీ సంబరాలు జరుపుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూర్ వేమెన్ రెడ్డి. ఉప సర్పంచ్ గంధం సురేష్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్. ఎలిమినేటి సాయి. సంఘపు మురళి.రాజు.సతీష్.మని
దండు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హెులీ వేడుకలు



చండూర్ మార్చి 14 (సూర్య టుడే): గట్టుప్పల్ మండల కేంద్రం లో ఘనంగా హెులీ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పలు పలు కాలనిలో యువతి యువకులు చిన్నారులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో స్నేహితులకు హెులీ శుభాకాంక్షలు తెలియజెస్తూ రకరకాల రంగులతో ఉదయం నుండి సాయంత్రం వరకు హెులీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు కలిసి మెలిసి హెులీ జరుపుకోవలని పలువురు తెలిపారు. హెులీ వేడుకల్లో పిషికే రాంబాబు, చెరుపల్లి కృష్ణ, నారని జగన్, మిర్యాల పురుషోత్తం, చేరుపెల్లి రమేష్, నారని శ్రీను,కర్నాటి రవీందర్, భాస్కర్, బోయపల్లి రమేష్, పున్న రామకృష్ణ, కర్నాటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాచారంలో హెూలీ సంబరాలు



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 14):. హెూలీ అనేది భారతదేశంలో వసంత రాకను, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ, గురువారం రాత్రి కాముని చిత్రపటాన్ని డబ్బులతో ఊరేగించి కామ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం యాచారంమండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ పండుగ ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామంలో చిన్నారులు రంగురంగులతో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు తక్కలపల్లి తండా గ్రామ సమీపంలో నక్కగుట్ట తండాలో మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ మహిళలతో హెూలీ ఆడారు. కుల మతాల కతీతంగా వివిధ రంగులతో భారతీయ సంస్కృతిలో ఐక్యత, ఆనందాన్ని పెంచుతుంది. ఇలాంటి పండగలు ఉత్సాహపూరితంగా జరుపుకోవడం శుభ పరిణామం. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
శనివారం 15 మార్చి 2025

# షాద్ నగర్ లో ఘనంగా హెూలీ సంబరాలు





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 14):హెూలీపండుగపురస్కరించుకొని షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెూలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగిందని గోదా మాదవులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కే. చెన్నయ్య, తిరుపతి రెడ్డి, తెలిపారు. అనంతరం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని మల్లికార్జున కాలనీ ,భగీరథ కాలనీ , బీరప్ప కాలనీ, జి ఎస్ ఆర్ కాలనీ , ఆదర్శ , శ్రీహర్ష కాలనీ , హాజీపల్లి రోడ్ , తదితర ప్రాంతాలలో హెూలీ సంబరాలను 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోద మాధవులు యాదవ్ కాలనీ వాసులతో కలిసి హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీలవాసులు ఆంజనేయులు , అక్షయ్ , శంకర్, గణేష్ , జయవర్ధన్ , మల్లేష్ , రాము, ప్రతాపరెడ్డి ,రమేష్ , శ్రీనివాస్, యాదవ్ , శ్రీనివాస్ గౌడ్ , శ్రవణ్ రంజిత్ , గౌరీ , మాధవరెడ్డి , పాలకొండ సందీప్ గౌడ్, మానపాటి ప్రదీప్ కుమార్, సుదర్శన్ గౌడ్, మం గులాల్ నాయక్, సోంపురి రవీందర్ ముదిరాజ్, పరంధాములు యాదవ్, వడ్ల హేమంత్ కుమార్, వడ్ల భవాని శంకర్, మనోహర్ రెడ్డి కృష్ణారెడ్డి , రాజేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డి, పాండు నాయక్, మనోహర్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు. షాద్ నగర్ పట్టణంలోని న్యూ పవర్ కుంగ్ ఫూ విద్యార్థులు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

షాద్ నగర్ బైపాస్ లో స్నేహమేరా జీవితం అంటూ.. నడి కూడా రవి యాదవ్ కే నాగరాజు అశోక్ యాదవ్ రాజు యాదవ్ జర్నలిస్టు దర్శన్ గౌడ్ కు రంగులు వేసి శుభాకాంక్షలు తెలిపారు .ఫరూక్ నగర్: మండలం పరిధిలోని గంటల వెల్లి తండా లో గంట్లవెల్లి సుమన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు విజయవంతంగా జరుపుకున్నారు.విజయనగర్ కాలనీలో చిన్నారులు హెూలీ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

షాద్ నగర్ పట్టణంలో టిఆర్ఎస్ నాయకుడు రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాల్లో అందే బాబయ్య కు రంగులు వేసి శు భాకాంక్షలు తెలిపారు, కుమార్ గౌడ్, చీపిరి రాజు తదితరులు హెూలీ సంబరాలు జరుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు.

కేశంపేట మండలంలో కొత్తపేట్ గ్రామంలో మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు రంగులతో హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. మండల పరిధిలోని చింతగుంటపల్లి : గ్రామంలో రమేష్ యాదవ్ మిత్రులు హెూలీ సంబరాల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. కొండారెడ్డిపల్లి : గ్రామంలో కానం ప్రేమ్ కుమార్ గౌడ్ మిత్రబృందం హెూలీ పండుగ సందర్భంగా ఒకరికొకరు రంగులు వేసుకొని ఆనందం తో హెూలీ సంబరాలు చేసుకున్నారు.

తొమ్మిది రేకుల: గ్రామంలో బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ ఉత్సవాల్లో పాల్గొన్న వెంకటరెడ్డి, జి శేఖర్, రామ్ రెడ్డి, వెంకటేష్, నిరంజన్, శ్రీనివాస్ ,సేవ్య నాయక్, రాజు నాయక్, సక్రు నాయక్ ,కిషన్ తదితరులు పాల్గొని హెూలీ సంబరాలు చేసుకున్నారు. నిడుదవెల్లి శ్యామ్ రావు తండా: యువకులు హెూలీ ఉత్సవాలు.. చందు నాయక్ ఆధ్వర్యంలో తిరుపతి నాయక్, అంజి నాయక్, హనుమంతు నాయక్, మాజీ సర్పంచ్ జల్ సింగ్, బిక్యనాయక్ ,జంగాచారి, బద్య నాయక్, రమేష్ నాయక్ ,పి. రవినాయక్, ఘనంగా నిర్వహించారు.

# చండూరు పట్టణంలో హెూలీ పండుగ సంబరాలు



చండూర్ మార్చి 14 (సూర్య టుడే): చండూరు పట్టణ వ్యాప్తంగా వాడ వాడలా రంగులతో ఆ ప్రాంతమంతా కలకలలాడుతూ, ప్రకృతిలో లభించే రంగులను ఉపయోగించి హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. అంగడిపేట గ్రామానికి చెందిన వాస్తవ్యులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రంగులను ఒకరికొకరు పూసుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత చంద్రశేఖర్ గౌడ్, తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, రామ్మూర్తి, బోయపల్లి బిక్షపతి, చిలువేరు బిక్షపతి, బొల్లం రమ శంకర్ యాదవ్, అయితగోని జగదీష్ గౌడ్, మారగోని శివ, కొండ శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మురుగునీరు వెళ్లేది ఎలా..?



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 14బీ చింతపల్లి మండల కేంద్రంలోని బిసి కాలనిలో (మోరి)మురుగు నీటి ప్రవాహం ఎక్కువై వెళ్లే దారి లేక మల్లపడి దోమలు, ఈగలతో దుర్వాసనతో జబ్బుల బారిన పడుతున్నామని అధికారులకు ఎన్నోసార్లు తెలిపినా పట్టించుకోవడంలేదని కాలని వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలనీ ప్రజల సమస్యలపై అధికారులు స్పందించి ఆదర్శ పాఠశాల గేటు ముందు పూడిపోయిన కాలువలు తీయించి మురికినీరు వెళ్లేలా పరిష్కరించాలని బీసీ కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

# అంగడిపేట గ్రామంలో ఘనంగా హెూలీ సంబరాలు



చండూర్ మార్చి 14 (సూర్య టుడే):చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇర్గి రామన్న ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రకరకాల రంగులను ఒకరికొకరు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇర్గి రామన్న, ఇర్గి మల్లేష్, ఇర్గి వెంకటేశం, ఇర్గి లింగస్వామి, ఇర్గి శంకర్, నల్లగంటి మల్లేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పార్టీలకు అతీతంగా హెూలీ వేడుకలు



చండూర్ మార్చి 14 (సూర్య టుడే): చండూరు పట్టణంలో వివిధ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ ఆటపాటలతో, నృత్యాలతో, కేరింతలతో పరిసర ప్రాంతాలు రంగుల మయమయ్యాయి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ చండూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్, సన్ షైన్ పాఠశాల అధినేత కోడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ చండూర్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, తాజా మాజీ రెండో వార్డు కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, కొత్తపాటి సతీష్, రావిరాల నాగేష్, పున్న సైదులు, నలపరాజు సతీష్, మోగుదాల దశరథ, కల్లెట్ల మారయ్య, ఇడికోజు నాగరాజు, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, బ్రహ్మం, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతూ వ్యక్తి అరెస్టు



యాచారం, సూర్య న్యూస్ (మార్చి14 ): బెల్ట్ షాపు నిర్వహణతో మద్యం విక్రయిస్తూ ఓ వ్యక్తి పోలీసులచే పట్టుబడ్డాడు. హెూలీ పండుగ రోజున మద్యం షాపులు తెరిచి ఉండకూడదని అటు ప్రభుత్వం, ఇటు పోలీసు శాఖ నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసినా యధావిధిగా హెూలీ పండుగ రోజు కూడా ఓ బెల్టు షాపు నిర్వాహకుడు మద్యం విక్రయించాడు. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ్మలోనిగూడకు చెందిన రాములు (55) వృత్తిరీత్యా కిరాణా షాపు నిర్వహిస్తూ బెల్టు షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో తమ్మలోనిగూడలో రాములు అనుమతులు లేకుండానే బెల్టు షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నాడన్న పక్కా సమాచారం తెలుసుకొని ఎస్సై, పోలీసులు కిరాణా షాపుపై దాడి చేసి సోదాలు చేశారు. సోదాలో పలు మద్యం సీసాలు లభ్యమైనట్లు పేర్కొన్నారు. లభ్యమైన వాటిలో ఇంపీరియల్ బ్లూ 750 ఎంఎల్ ఒక సీసా, కింగ్ ఫిషర్ బీర్లు 24 సీసాలు , రాయల్ స్టాగ్ 5 సీసాలు, ఐకాన్ క్యూ 4 సీసాలు ఉన్నాయని వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి వ్యక్తి మృతి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 14 ఈనెల 10 వతేదీ రాత్రి 11 గంటలకు చెర్కా కుమార్ తండ్రి యాదయ్య, 58. తన కుమారుడు శ్రావణ్ కుమార్ తో కలిసి ఇబ్రహీంపట్నం పెద్దచెర్వు నుండి ఇబ్రహీంపట్నంకు వెళు తుండగా, వారి యాక్టివా మోటార్ సైకిల్ నెం. టీఎస్ -07-కెడి - 5884 పై, పెద్దచెర్వు ఇబ్రహీంపట్నం సమీపంలోకి చేరు కున్న సమయంలో శ్రావణ్ కుమార్ తన యాక్టివాను నడుపుతూ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. ఫలితంగా చెర్క కుమార్ తలకు తీవ్రగాయమై రక్తస్రావం కాగా వెంటనే గాయపడిన వారిని చికిత్స కోసం ఇబ్రహీం పట్నంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించారు, చెర్కా కుమార్ గత మూడు రోజులుగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. శుక్రవారం నిద్ర లేవక పోవడంతో వెంటనే అతన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పుడు డ్యూటీ డాక్టర్ చెక్ చేసి చెర్కా కుమార్ మరణించాడని ప్రకటించాడు. ఫిర్యాదుదారుడు శ్రావణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని 13వ తేదీ గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# విద్యాదాయిని లో ఘనంగా హెూలీ వేడుకలు



చండూర్ మార్చి 14 (సూర్య టుడే):
గట్టుప్పల్ మండల కేంద్రము లోని గురువారం రోజు కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లో ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. హెూలీ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో వివిధ రకాల పూలతో రంగులను ఏ విధంగా తయారుచేస్తారో విద్యార్థులకు వివరించి, పురాణాలలో సత్యభామ శ్రీకృష్ణుని ప్రేమానురాగాలకు, ప్రతిష్టకు నిదర్శనంగా హెూలీ పండుగ జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీనియర్ రిసోర్స్ పర్సన్ సరోజా, పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# చండూరు మున్సిపాలిటీ లో మున్సిపాలిటీ సిబ్బంది ఘనంగా హెూలీ వేడుకలు



చండూర్ మార్చి 14 (సూర్య టుడే): చండూరు మున్సిపాలిటీ లోని మున్సిపాలిటీ సిబ్బంది హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం సోదరభావంతో జరుపుకోవాలని, వివిధ రకాల పూలతో రంగులను ఒకరికొకరు చల్లుకుంటూ రంగుల పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగంటి లింగస్వామి, కత్తుల సైదులు, బీపంగి నాగరాజు, ఇర్గి యాదయ్య, గండూరి వెంకన్న మర్రి రమేష్, నల్లగంటి అలివేలు, జంగమ్మ, రవమ్మ, ఎల్లమ్మ, చంద్రమ్మ రేణుక, రజిత, బక్కమ్మ, కళమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

సూర్య తెలుగు దిన పత్రిక
శనివారం 15 మార్చి 2025

## సింహాచలంలో వైభవంగా డోలోత్సవం

సింహాచలం,మార్చి14 విశాఖపట్నం జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పన్న స్వామి పెళ్లి చూపులు ఉత్సవం, డోలోత్సవం సంప్రదాయ బద్ధంగా జరిగాయి. అర్చకులు స్వామి, అమ్మవార్లను సింహగిరి పైనుంచి మెట్ల మార్గంలో కొండ దిగువకు తీసుకొచ్చారు. పుష్కరిణి ఉద్యాన మండపంలో దేవతామూర్తులను ఉయ్యాలలో అధిష్ఠించి చూర్ణోత్సవం, వసంతోత్సవం, ఉయ్యాల సేవలు నిర్వహించారు. అప్పన్న స్వామి సోదరి, పైడితల్లి అమ్మవారి కుమార్తెతో స్వామికి పెళ్లి కుదిరిన సందర్భంగా అర్చకులు, గ్రామస్థులు ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు. డోలోత్సవం అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామ తిరువీధి మహోత్సవం కనుల పండువగా సాగింది. ఏప్రిల్ 8న సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక తిరు కల్యాణోత్సవం, రథోత్సవం వైభవంగా జరగనున్నాయి.

## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

### చర్చలు విఫలం కావడంతో సమ్మె యధాతథం

న్యూఢిల్లీ,మార్చి14 బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయీస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది.

ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంఎ÷- లాయీస్ అసోసియేషన్. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఒఎఃక్షఅ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయీస్ , ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.

## హోళీ శుభాకాంక్షలు తెలిపిన టెక్ దిగ్గజాలు

న్యూఢిల్లీ,మార్చి14: దేశ ప్రజలు మరీ ముఖ్యంగా యువత, చిన్నారులు హోలీని ఎంజాయ్ చేస్తున్న వేళ, ఈ పండగను పురస్కరించుకొని ప్రముఖ టెక్ సంస్థలు యాపిల్, గూగుల్ సీఈఓలు టిమ్‌కుక్, సుందర్ పిచాయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'హోలీ పండగ చేసుకుంటున్నవారందరికీ శుభాకాంక్షలు' అని పోస్టు పెట్టిన కుక్.. ఐఫోన్‌లో తీసిన ఫొటోను షేర్ చేశారు. ఆనందోత్సాహాలతో పండగ చేసుకుంటున్న ఓ అమ్మాయి చిత్రమది. భారత్‌లో హోలీ సంబరాలను గూగుల్ పిక్సెల్ ఫోన్‌లో బంధించిన దృశ్యాలను సుందర్ పిచాయ్ షేర్ చేశారు. ఇక, టిమ్ కుక్ షేర్ చేసిన అమ్మాయి పేరు కుశాగ్రా తివారీ. టాలెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ఎగ్జిఫ్ మీడియా సీఈఓ ఆమె. వీరిద్దరూ పెట్టిన పోస్టులపై నెటిజన్లు స్పందిస్తున్నారు

## భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్,మార్చి14 తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్ర తలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరా బాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు

# గోశాలను ప్రారంభించిన లోకేశ్

### మంగళగిరి అభివృద్ధికి హామీ

మంగళగిరి,మార్చి14 మంగళగిరికి మంత్రి నారా లోకేష్ హామీల వర్షం కురిపించారు. నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం, యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో భగవాన్ మహావీర్ గోశాల సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన గోశాలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఏపీలో ఎప్పుడూ జరగని విధంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదిలావుంటే మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 12 గంటలకు నిర్వహించిన స్వామి



వారి కల్యాణమహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరఫున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం



రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామ దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి14 ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిప దాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా



పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయ వాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

## చేపల వలకు చిక్కిన కొండచిలువ



హైదరాబాద్,మార్చి14 పండుగ పూట చేపలు పడదామని చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో వల వేసి చేపల కోసం చూస్తున్నారు. ఇంతలో ఏదో బరువుగా తగలడంతో ఆశగా వలను పైకి గుంజారు. అందులో చేపలకు బదులు కొండ చిలువ ఉండటంతో చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో చోటుచేసుకున్నది. హెూలీ పండుగ సందర్భంగా మత్స్యకారులు గ్రామంలోని ఊర చెరువులో చేపల కోసం వలలు వేశారు . ఈ క్రమంలో జాలర్ల వలలో కొండచిలువ పడింది. ఈ విషయం దావనంలా వ్యాపించడంతో కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.

## పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి

### పోలీసుల చిత్రహింసలతోనే చనిపోయాడని బాధితుల ఆరోపణ

నిజామాబాద్,మార్చి14 నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు.

దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
శనివారం 15 మార్చి 2025

## సంపాదకీయం

# నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకారానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు

తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

# రైలు హైజాక్ ఉగ్రవాదలు వెనక భారత్ హస్తం

## పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్- ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి




న్యూఢిల్లీ,మార్చి14 బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరి స్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘానిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

# జన్మతఃపౌరసత్వం రద్దు వ్యవహారం

## ఫెడరల్ కోర్టుల రద్దపై సుప్రీంకు ట్రంప్





వాషింగ్టన్,మార్చి14 జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై

పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.

# శరవేగంగా అమరావతి పునర్నిర్మాణం

## ప్రారంభ పనులకు ప్రధాని మోడీకి ఆహ్వానం




అమరావతి,మార్చి14 ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గతంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై దృష్టి పెట్టింది.. ఇప్పటికే అన్ని అడ్డంకులను అధిగమించి.. రాజధాని పనుల ప్రారంభానికి సిద్ధం అవుతోంది.. ఈ నేపథ్యంలో అమరావతి పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీని ప్రభుత్వం ఆహ్వానించింది.. మొన్న ఢిల్లీ టూర్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించారు.. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉండడంతో ప్రధాని నరేంద్ర మోడీ చేత మళ్లీ రాజధాని ప్రారంభోత్సవం చేయిచాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు.. దీని కోసం వచ్చే నెలలో రెండు తేదీలను పరిశీలిస్తోంది ఏపీ ప్రభుత్వం.. అయితే, ప్రధాని మోడీ ఇచ్చే అపాయింట్‌మెంట్ ప్రకారం.. అందులో ఏదో ఒక డేట్ ఫిక్స్ అవుతుందం టున్నాయి ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా వచ్చే నెల మూడో వారంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందంటున్నాయి ఏపీ ప్రభుత్వ వర్గాలు.. రాజధాని అమరావతి ప్రాంతంలో నవ నగరాల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.. స్పోర్ట్స్ సిటీ,

ఎలక్ట్రానిక్ సిటీల్లో ఏదో ఒకటి ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది.. కాగా, రాజధాని అమరావతిలో మొత్తం రూ. 64,721 కోట్లతో 73 పనులను అంచనా వేసింది ఏపీ ప్రభుత్వం.. ఆ 73 పనుల్లో 63 పనులకు టెండర్లు పూర్తి చేశామని ఇప్పటికే మంత్రి నారాయణ వెల్లడించారు.. వాటి విలువ రూ. 39,678 కోట్లని తెలిపిన విషయం విదితమే.. అమరావతి నిర్మాణాలపై అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన ఆయన.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల భవనాల నిర్మా ణాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని.. సీఆర్‌డీఏ అథారిటీ సమావే శంలో ఆమోదం తెలిపి సంస్థలకు లేఖలు ఇస్తామని పేర్కొన్నారు.. మొత్తంగా అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్, ఏడీబీ రూ. 13,400 కోట్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చాయని.. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రూ. 5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ. 11 వేల కోట్లు అనుమతివచ్చిందని తెలిపారు.. ఇక, కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద రూ. 1560 కోట్లు ఇస్తుందని కూడా మంత్రి నారాయణ వెల్లడించిన విషయం విదితమే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
శనివారం 15 మార్చి 2025

# సెన్సెక్స్ ఐదో రోజూ డౌన్

స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగాయి. రియల్టీ, ఐటీ, ఆటో రంగ షేర్లలో అమ్మకాలు ఇందుకు కారణమయ్యాయి. గురువారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ మరో 200.85 పాయింట్లు కోల్పోయి...

సెన్సెక్స్ ఐదో రోజూ డౌన్

200 పాయింట్లు నష్టపోయిన సూచీ

ముంబై: స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగాయి. రియల్టీ, ఐటీ, ఆటో రంగ షేర్లలో అమ్మకాలు ఇందుకు కారణమయ్యాయి. గురువారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ మరో 200.85 పాయింట్లు కోల్పోయి 73,828.91 వద్దకు జారుకుంది. సూచీ నష్టపోవడం వరుసగా ఇది ఐదో రోజు. నిఫ్టీ విషయానికొస్తే, 73.30 పాయింట్లు క్షీణించి 22,397.20 వద్ద క్లోజైంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 8 రాణించగా.. 22 నష్టపోయాయి. జొమాటో షేరు 1.97 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్ 1.95 శాతం వరకు తగ్గాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అర శాతానికి పైగా పెరిగాయు. ఎల్‌జీ రూ.15,000 కోట్ల ఐపీఓకు సెబీ ఆమోదం: దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీకి భారత అనుబంధ విభాగమైన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు సెబీ ఆమో దం తెలిపింది.



# హల్దిరామ్స్‌లో టెమాసెక్‌కు 10% వాటా




న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ప్యాక్డ్ స్నాక్ అండ్ స్వీట్స్ కంపెనీ, రెస్టారెంట్ల ఆపరేటర్ హల్దిరామ్ స్నాక్స్ ఫుడ్‌లో 10 శాతం వాటాను సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడి సంస్థ టెమాసెక్ కొనుగోలు చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించి ఇరువర్గాల మధ్య విధిగా కట్టుబడి ఉండే ఒప్పందం ఈ నెల 11న (మంగళవారం) కుదిరినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగం గా హల్దిరామ్ స్నాక్ ఫుడ్ మార్కెట్ విలువను 1,000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.85,000 కోట్లు)గా లెక్కగట్టినట్లు సమాచారం. అంటే, సంస్థలో 10 శాతం వాటా కోసం టెమాసెక్ 100 కోట్ల డాలర్లు (రూ.8,500 కోట్లు) చెల్లించనుంది. దేశీయ ప్యాక్డ్ ఫుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకిదే అతిపెద్ద వాటా కొనుగోలు ఒప్పందం. అంతేకాదు, హల్దిరామ్ ప్రమోటర్లైన అగర్వాల్ కుటుంబం ప్రస్తుతం సంస్థలో 100 శాతం వాటా కలిగి ఉంది. అగర్వాల్ కుటుంబం వాటా విక్రయించడం ఇదే తొలిసారి. వ్యాపార విస్తరణకు నిధులు సమీకరించేందుకు సంస్థలో వాటా విక్రయించాలని అగర్వాల్ ఫ్యామిలీ గత కొన్ని నెలలుగా బ్లాక్‌స్టోన్, ఆల్ఫావేవ్, బెయిన్ క్యాపిటల్ సహా పలు ఇన్వెస్టర్లతో సంప్రదింపులు సాగించింది. గతంలో మెజారిటీ వాటా విక్రయం కోసం ప్రయత్నించినప్పటికీ మైనారిటీ వాటా ఉపసంహరణతో సరిపెట్టుకుంది.

**మరో 5 శాతం వాటా విక్రయం!?**

అగర్వాల్ కుటుంబం కంపెనీలో మరో 5 శాతం వాటాను విక్రయించే యోచనలో ఉన్నదని, ఇందుకోసం ఇతర ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్‌తో పాటు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అంతేకాదు, నిధుల సమీకరణ కోసం హల్దిరామ్ వచ్చే ఏడాది ఐపీఓకు సైతం వచ్చే

**ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.**

1937లో ప్రారంభం: హల్దిరామ్స్ 1937లో రాజస్థాన్‌లోని బికనేర్‌లో కేవలం మిఠాయిలు, చిరుతిళ్ల విక్రయ కొట్టుగా ప్రారంభమైంది. గంగ బిషన్ అగర్వాల్ దీన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి సంస్థగా అవతరించింది.

# 2028 నాటికి భారత్‌ఏ:3




న్యూఢిల్లీ: భారత్ 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, అప్పటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 5.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.495 లక్షల కోట్లు) చేరుతుందని అంతర్జాతీయ ఆర్థిక సర్వీసుల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. 2023లో 3.5 లక్షల కోట్ల డాలర్లున్న భారత ఆర్థిక వ్యవస్థ 2026 నాటికి 4.7 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని, ఫలితంగా అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని పేర్కొంది.అత్యంత ఆకర్షణీయ వినియోగ మార్కెట్‌గా మారడం, ప్రపంచ ఉత్పాదకతలో తన వాటా పెంచుకోవడం, విధానపరమైన మద్దతుతో సాధించిన స్థూల ఆర్థిక స్థిరత్వం, మెరుగైన మౌలిక వసతులు ఇందుకు కారణమని తాజా నివేదికలో తేల్చి చెప్పింది. 1990లో 12వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2000 నాటికి 13వ స్థానానికి దిగజారింది. ఆ తర్వాత తిరిగి పుంజుకుని 2020 నాటికి 9వ స్థానానికి, 2023 నాటికి ఐదో స్థానానికి చేరింది. ప్రపంచ జీడీపీలో భారత్ వాటా ప్రస్తుతం 3.5 శాతం ఉండగా 2029 నాటికి 4.5 శాతానికి చేరుతుందని తెలిపింది

# బుమ్రా పూర్తిస్థాయి ఫిట్ నెస్..

**ఏప్రిల్ లో ముంబయి జట్టుతో కలిసే అవకాశం**



ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం వెన్నునొప్పి గాయం నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నాడు. మరో 8 రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అతడి విషయంలో ముంబయి మేనేజ్?మెంట్?లో ఆందోళన కొనసాగుతోంది. గత కొంతకాలంగా క్రికెట్?కు దూరంగా ఉంటున్న బుమ్రా ఈ ఐపీఎల్?లోనైనా బరిలోకి దిగుతాడా అనేది అనుమానంగా ఉంది. ఈ క్రమంలో బుమ్రా గురించి ఓ అప్డేట్ వచ్చింది. బుమ్రా ఇంకా పూర్తిస్థాయి ఫిట్?నెస్ సాధించనట్లు తెలుస్తోంది. బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి ఇంకా అతడికి క్లియరెన్స్ రాలేదు. ఐపీఎల్? తర్వాత ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ నేపథ్యంలో బుమ్రాపై బీసీసీఐ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే బుమ్రాకు క్లియరెన్స్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. దీంతో 2025 ఐపీఎల్? సీజన్?లో ప్రారంభ మ్యాచ్?లకు అతడు దూరం కానున్నాడు.అయితే ఏప్రిల్ తొలి లేదా రెండో వారంలో ముంబయి జట్టుతో కలిసే అవకాశం ఉంది. కానీ అది కూడా పక్కాగా చెప్పలేం. మొత్తానికి బుమ్రా ఎన్ని మ్యాచ్?లు మిస్ అవుతాడు? అనేది కూడా క్లారిటీ లేదు. ఇది ముంబయికి గట్టి ఎదురు దెబ్బే! గతేడాది పేలవ ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొన్న ముంబయి ఈసారి ఎలాగైనా ఛాంపియన్?గా నిలవాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలోనే కివీస్ పేసర్ ట్రెంట్ బౌల్ట్?ను వేలంలో కొనుగోలు చేసింది. బుమ్రా– బౌల్ట్ ద్వయంతో ముంబయి పేస్ బలంగా కనిపించింది. కానీ, ప్రస్తుతం బుమ్రా గైర్హాజరీ వల్ల బౌల్ట్?పైనే పేస్ భారం పడేలా ఉంది. మరోవైపు దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, అర్జున్ తెందూల్కర్ ఉన్నప్పటికీ బుమ్రా స్థాయిలో ప్రభావం చూపలేరు! కాగా, మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్?తో ముంబయి తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత వరుసగా మార్చి 29న (గుజరాత్), మార్చి 31న (కోల్?కతా), ఏప్రిల్ 04 (లఖ్?నవూ), ఏప్రిల్ 07 (బెంగళూరు) మ్యాచ్?లు ఆడనుంది.

# ఢిల్లీ కొత్త కెప్టెన్ గా అక్షర్ పటేల్

**అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం**

ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది.



# సాక్షి పంత్ పెళ్లిలో నవ్వులే పువ్వులు

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ పెళ్లి ఇటీవల ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకకు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు హాజరయ్యారు. అందరిలోకెల్లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఫ్యామిలీతో అటెండ్ అయ్యాడు. పెళ్లికి ముందు నిర్వహించిన సంగీత్ కార్యక్రమంలో కూడా ధోనీ సందడి చేశాడు. పెళ్లి సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ధోనీ, సాక్షి, పంత్ మధ్య ఆకర్షణీయ సంభాషణ జరిగింది. అక్కడున్న వాళ్లు ఏదో ప్రశ్న అడుగా.. తమ రిలేషన్ షిప్ లో ధోనీనే లక్కీ అని సాక్షి మురిపెంగా చెప్పింది. దీంతో అక్కడున్న వారంతా హుషారయ్యారు. మధ్యలోకి ఎంటరైన పంత్.. ఆడవాళ్లందరూ ఇలాగే అనుకుంటారని కౌంటర్ వేయడంతో అక్కడంతా నవ్వులు పువ్వులు పూశాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లేకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు.






# ఫైనల్లోకి ముంబై ఇండియన్స్

డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అన్నిరంగాల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ముంబై.. గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం సాధించింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 213 పరుగులు చేసింది. ఓపెనర్ హీలీ మథ్యూస్ (50 బంతుల్లో 77, 10 ఫోర్లు, 3 సిక్సర్లు), వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ (41 బంతుల్లో 77, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీలతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 133 పరుగులు జోడించడంతో ముంబై భారీ స్కోరు సాధించింది. బౌలర్లలో డానియెల్ గిబ్సన్ కు రెండు వికెట్లు దక్కాయి. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన గుజరాత్.. ఛేజింగ్ లో చేతులెత్తేసింది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 15 మార్చి 2025



# కేబీసీ హోస్ట్‌కు అమితాబ్ గుడ్‌బై

ఐస్ లేదా షారూఖ్‌లో ఒకరు..? కౌన్ బనేగా కరోడ్ పతి ఈ షో ఆధారంగానే పలు భాషలలో ఇలాంటి షోలు రూపొంది మంచి సక్సెస్ అయ్యాయి. అయితే హిందీలో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వస్తోన్న ప్రముఖ క్విజ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి ఎంతో మందికి మంచి వినోదం పాటు విజ్ఞానం కూడా అందించింది. హోస్ట్ సీట్‌లో అమితాబ్ బచ్చన్ తప్ప మరో సెలబ్రిటీని ఎవరు కూడా పెద్దగా ఊహించుకోలేకపోయారు. ఇటీవలే 16వ సీజన్ పూర్తి కాగా.. ఈ షో హోస్ట్ నుంచి అమితాబ్ తప్పుకుంటారనే వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేశాయి. బిగ్ బి ఈ షోను వీడుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల గుండె పగిలినం పని అయింది. అయితే ఒకవేళ అమితాబ్ బచ్చన్' నుంచి వెళ్ళిపోతే ఆయన స్థానంలో షారూఖ్ ఖాన్ లేదా ఐశ్వర్యరాయ్ హోస్ట్‌గా వస్తారని కూడా ప్రచారం జరిగింది. గత కొద్ది రోజులుగా ఇలా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిగ్ బీ క్లారిటీ ఇచ్చేశారు. 16వ సీజన్ చివరి ఎపిసోడ్‌లో మాట్లాడిన ఆయన ఎమోషనల్ స్పీచ్ ఇస్తూ అన్ని రూమర్స్‌కి చెక్ పెట్టారు. గత 16 సీజన్లలో కౌన్ బనేగా కరోడ్‌పతి విశేష ఆదరణ పొందింది. నేను హోస్ట్‌గా వ్యవహరించిన ప్రతిసారీ ఆడియన్స్ నుంచి నాకు ఎంతో ప్రేమ మద్దతు లభించింది. గత 25 ఏళ్లుగా మమ్మల్ని అదే ప్రేమ, మద్దతు నిలబెట్టింది. ఈ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం నిజంగా విజయవంతమైందని నేను నమ్ముతున్నాను. ఇక లేడిస్ అండ్ జెంటిల్మెన్ వచ్చే సీజన్‌లో మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. మీ కృషిని నమ్మండి, కలలని సజీవంగా ఉంచుకోండి. ఎక్కడ ఆగకండి, ఎవరికి తలవంచకండి. మీరు ఇప్పుడు ఎలా ఉన్నారో అలానే ఉంటే వారు విలువైన వారు. ఈ సీజన్ నుండి నిష్క్రమిస్తున్నాను. తిరిగి వచ్చే సీజన్‌లో కలుద్దాం అని అమితాబ్ బచ్చన్ అనడంతో వచ్చే సీజన్‌కి కూడా ఆయనే హోస్ట్‌గా ఉంటారని అందరికి ఓ క్లారిటీ వచ్చేసింది. ఇక అమితాబ్ విషయానికి వస్తే 80 ఏళ్ల వయస్సులో కూడా చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నారు.షోలు, సినిమాలతో సందడి చేస్తున్నారు. గతేడాది ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో మెప్పించిన ఆయన రజినీ వేట్టయాన్ సినిమాలో జస్టిస్ సత్యదేవ్‌గా కనిపించి అలరించారు. ప్రస్తుతం అమితాబ్ 'రామాయణ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.

# వింతవ్యాధితో బాధపడుతున్న స్నేహ



ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ స్నేహ. 2000 నుంచి 2020 వరకు హీరోయన్ గా చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో ఆకట్టుకునేది. ఎక్కడ కూడా అశ్లీలతకి చోటు లేకుండా సినిమాలలో తన పాత్రలు ఎంచుకునేది. అయితే సినిమాలలో కొనసాగుతున్న సమయంలోనే స్నేహ 2012 మే 11న ప్రసన్న అనే నటుడిని వివాహం చేసుకుంది. తమిళ సినిమా షూటింగ్‌లో కలుసుకున్న వీరు, ఆ సినిమా షూటింగ్ అయిపోయే వరకు ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం స్నేహ వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంది. ఇక పెళ్లి తర్వాత సినిమాలు కాస్త తగ్గించిన స్నేహ సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తుంది. రామ్ చరణ్ వినయవిధేయ రామ సినినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ అనంతరం పలు హిట్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ పోషించింది. గత ఏడాది వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'గోట్' సినిమాలో విజయ్ దళపతి భార్యగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో సావిత్రి, సౌందర్య తరువాత అంత పద్దతిగల హీరోయిన్ గా స్నేహాకు మంచి పేరు ఉంది. కమర్షియల్ సినిమాలు ఇండస్ట్రీని ఏలుతున్న సమయంలో స్నేహ చీర కట్టుతోనే ఎక్కువగా కనిపించింది. తాజాగా స్నేహకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో స్నేహ తన భర్తతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొంది.

అందులో తనకి ఓసీడీ ఉందని తెలిపింది. దానికి వెంటనే రియాక్ట్ అయిన స్నేహ భర్త ప్రసన్న.. అవును ఇల్లు అది బాలేదు ఇది బాలేదు అంటూ 3 సార్లు మార్చింది. ఇక ఆమె మార్చకుండా ఉన్నది నన్ను ఒక్కడినే అంటూ సెటైర్ వేశాడు.అప్పుడు స్నేహ స్పం దిస్తూ.. అవును నాకు ఇల్లు ఎప్పుడు శుభ్రంగా ఉండాలి. కిచెన్ క్లీన్ లేకపోతే అస్సలు ఊరుకోను.

ఈ ఓసీడీ సమస్య అరుదైనదే అయిన అంతగా భయపడా ల్సిన పని లేదు అంటూ స్నేహ అప్పట్లో చెప్పుకు రాగా, ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.

# మలయాళ ముద్దుగుమ్మకు ఓ వింత ప్రశ్న



చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక

ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు.


ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

# రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్



కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# అప్పుడు నేను తప్పు చేశాను.. ఇప్పుడు మానేశా.. : సుప్రీత



సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతురు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమధ్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com